జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
బుధవారం 1-4-2026 పేజీలు : 6





పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించండి..

## పెన్షనర్ల ప్రాణాలను కాపాడండి...

- ప్రభుత్వ హత్యలు ఆపండి
- కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన , మెమోరాండం అందజేత

సంకా బద్రీనారాయణ

మహబూబాబాద్ మార్చి 31. ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః లి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్( బకాయిల సాధన కమిటీ )రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా రేవా (=జుబెూ) జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మరియు గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, గూగుల్లోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఫిబ్రవరి 2026 వరకు రిటైర్డ్ అయిన పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని వివిధ రకాల ఉద్యమాలు ఆరు నెలల నుండి చేస్తున్నప్పటికీ, ప్రభుత్వము బకాయిలు చెల్లించని కారణంగా రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షాలు రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరినప్పటికీ ప్రభుత్వము కావాలని

మిగతా 3లో...



# మార్కెట్ యార్డులో నిండిన మొక్కజొన్నలు

6 లో..

- రోజుల తరబడి రైతన్నల నిరీక్షణ
- తక్షణమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్
- వ్యవసాయ అధికారుల లాగిన్ ఆధారంగా కొనుగోళ్ళు
- ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని రైతుల ఆవేదన



**కేసముద్రం, మార్చి 31 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ మంగళవారం మొక్కజొన్నలతో కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పండించిన రైతు నుంచి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని పలికిన ప్రభుత్వ పాలకులు వ్యవసాయ మార్కెట్లో మాత్రం చిత్తశుద్ధి చూపడం.ఈ సంవత్సరం ముందస్తుగా మొక్కజొన్నల...



## కొత్తపేట జిపిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

- భద్రతే అభివృద్ధికి బలమైన పునాది
- సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎస్పీకి ఆహ్వానం
- సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్

బయ్యారం,,మార్చి 31. ప్రజా జ్యోతిః ప్రజల భద్రత,గ్రామ అభివృద్ధి,నేర నియంత్రణ దిశగా బయ్యారం మండలం కొత్తపేట జిపి లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శబరీష్ ని గార్ల బయ్యారం సీఐ రవీందర్,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఎస్పీ తో మాట్లాడుతూ గ్రామంలోప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ,అనుమానాస్పద కదలికలపై నిఘా,రాత్రి వేళల్లో భద్రతా వ్యవస్థ బలోపేతం చేయడం కోసం ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిమని..

మిగతా 4లో...

# అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల సీజ్ చేసిన

## ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్

**ప్రజాజ్యోతి పేద్దవంగర, మార్చి 31:** మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పోచారం గ్రామ శివారులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను గుర్తించి, వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై ట్రాక్టర్ డ్రైవర్లు బానోత్ గోపాల్, బానోత్ యాకూబ్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా, ప్రభుత్వ



అనుమతులు లేకుండా ఇసుక లేదా ఇతర ఖనిజాలను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# చిర్ర యాకాంతం గౌడ్ కి ఘన సన్మానం

**కేసముద్రం,మార్చి 31(ప్రజాజ్యోతి):** కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు అధ్యాపక బృందంతో కలిసి విద్యావేత్త,సామాజికవేత్త,శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీ చిర్ర యాకాంతం గౌడ్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు గారు మాట్లాడుతూ కష్టపడి చదివి పేద పిల్లలకు సహాయం చేసే విధంగా విద్య సంస్థను ఏర్పరిచి 23 ఏళ్ల నుండి వందల మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఆదర్శప్రాయంగా నిలిచిన యాకాంతం గౌడ్ సేవలు చాలా గొప్పవని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పాటుపడుతున్న ఏకాంతం గౌడ్ ని



అధ్యాపకు బృందం సన్మానించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సిహెచ్. మైసయ్య,డాక్టర్ రమేష్ నాయక్,ప్రవీణ్ కుమార్,మంజుల, సలీం,రాజు ,యాదగిరి , రవి,రమాదేవి,మున్నీ మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యవృత్తిలో నర్సులపాత్ర కీలకం



**తొర్రూరు, మార్చి 31 ( ప్రజా జ్యోతి ):** నర్సింగ్ వృత్తి నిష్కల్మషమైన మనసుకు, నిస్వార్థమైన సేవలకు ప్రతీక అని డీ సీ హెచ్ ఎస్ డాక్టర్ చింత రమేష్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ మిద్దె పాక హేమలత పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, ఇతర వైద్య సిబ్బంది హేమలతను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డి సి హెచ్ ఎస్ మాట్లాడుతూ.. వైద్య రంగంలో నర్సుల కొరత తీవ్రంగా ఉందన్నారు. నర్సులు బాధ్యతగా, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేస్తూ రోగులకు సేవలందిస్తున్నారని కొనియాడారు. వైద్య వృత్తిలో నర్సుల పాత్ర చాలా కీలకమని చెప్పారు.

రోగుల సంరక్షణ, భద్రతను మెరుగుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మానవీకరించడంలోనర్సులుకీలకపాత్ర పోషిస్తారన్నారు. సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ హేమలత వృత్తికి హుందాతనాన్ని, గౌరవాన్ని తీసుకువచ్చేలా విధులు నిర్వహించిందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరి ప్రసాద్, డాక్టర్ శంకర్, డాక్టర్ అనిల్, వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ మానస, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మితో మహిళలకు పదివేలకోట్ల ప్రయోజనం




**తొర్రూరు, మార్చి 31 ( ప్రజా జ్యోతి ):** ఆర్టీసీ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా ప్రయోజనం పొందారని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.10 వేల కోట్ల ప్రయాణ ఛార్జీల ఆదాపై డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి డీఎం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల మహిళలకు రూ.10 వేల కోట్ల విలువైన ఆర్థిక ప్రయోజనం లభించిందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన ప్రభుత్వం తెలంగాణలో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని (మహాలక్ష్మి) ప్రారంభించిందన్నారు. దీనిద్వారా కుటుంబాల బంధుత్వాలు పెరిగాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ఈ పథకం రెండేన్నరేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకుని మహిళా సాధికారతకు దోహదపడుతోందన్నారు. ప్రభుత్వం కష్టాల్లో ఉన్నా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఈ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ సంస్థ విజయవంతంగా కొనసాగిస్తుందని వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలందరూ ఎంతో సంతోషంగా.. ఎంతో ఆనందంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత రెడ్డి, ఎస్ఎం మల్లికార్జున్, ఏడిసిలు ప్రయాణికులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా గూడూరు మార్చి 31

గూడూరు మండల సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సీఐ వినయ్



కుమార్ ఈరోజు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

: హలో కామ్రేడ్... చలో గుంటూరు..

: హలో కామ్రేడ్... చలో గుంటూరు..

# అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు అలకుంట్ల సాయిలు

**ఏప్రిల్ 4,5 న గుంటూరులో జరుగు ఏఐకేఎంఎస్ జాతీయ జనరల్ కౌన్సిల్ సభాలను జయప్రదం చేయండి.**

**నెల్లికుదురు, మార్చి 31,(ప్రజా జ్యోతి):** ఏప్రిల్ 4,5 తేదీలలో గుంటూరులో జరుగు ఏఐకేఎంఎస్ జాతీయ జనరల్ కౌన్సిల్



సమావేశాలను అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఆలకుంట్ల సాయిలు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రామన్నగూడెంలో ఏఐకేఎంఎస్ జాతీయ కార్యవర్గం ముద్రించిన కరపత్రాలను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ,2026 ఏప్రిల్ 4.5 తేదీల్లో గుంటూరులో కామ్రేడ్ మాదల నారాయ ణస్వామి ఆల్ వైన్ అసోసియేషన్ భవనంలో లో జరిగే జనరల్ కౌన్సిల్ సమావేశంలో దేశవ్యా ప్తంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పరిస్థితులు పై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరు గుతుందన్నారు. దేశంలో రైతులు కూలీలు పీడిత ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై రైతాంగ పంటలకు గిట్టుబాటు ధరలకై ఏఐకేఎంఎస్ నిరంతరం ఉద్యమి స్తుందని, బడా బుర్జువా బడా భూస్వామ్య వర్గాలకు ప్రభుత్వాలు కొమ్ముకా స్తునందున్న ఎన్ని ప్రభు త్వాలు మారినా పేద ప్రజల కూడు గూడు గుడ్డ భూమి కరువై అల్లాడు తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కనుకం వీర య్య,కర్ణ వెంకన్న, శివరాత్రి వెంకన్న, నరేష్ రెడ్డి,వెంకన్న, పాశం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఐ ను సన్మానించిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మహబూబాబాద్ జిల్లా గూడూరు మార్చి 31 ప్రజా జ్యోతిః** గూడూరు మండలంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ నూతనంగా విచ్చేసిన సందర్భంగా వర్స వినయ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించిన గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకన్న,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,జిల్లా కార్యదర్శి అర్రెం వీరస్వామి,మర్రిమిట్ట సర్పంచ్ పున్నం చందర్,గుండెంగా మాజీ సర్పంచ్ రవిసింగ్ రాథోడ్,మండల నాయకులు చీకటి శ్రీనివాస్,గుండెంగా గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు నాయక్,కాసోజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించండి...పెన్షనర్ల ప్రాణాలను కాపాడండి,

**- ప్రభుత్వ హత్యలు ఆపండి - కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ,**

**మెమోరాండం అందజేత. సంకా బద్రీనారాయణ**






**మహబూబాబాద్ మార్చి 31. ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః** లి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్( బకాయిల సాధన కమిటీ )రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ల ముందు నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగినది. ఈ సందర్భంగా రేవా (=జుబౌూ) జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మరియు గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్, గూగుల్లోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ మార్చి 2024 నుండి ఫిబ్రవరి 2026 వరకు రిటైర్డ్ అయిన పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని వివిధ రకాల ఉద్యమాలు ఆరు నెలల నుండి చేస్తున్నప్పటికీ, ప్రభుత్వము బకాయిలు చెల్లించని కారణంగా రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్షాలు రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరినప్పటికీ ప్రభుత్వము కావాలని పెన్షనర్ల సమస్య పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం మానవత్వం లేకుండా, దయ,కనికరము లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మొండివైకరి ప్రదర్శిస్తున్న వైఖరికి నిరసనగా ఈరోజు అసెంబ్లీ సమావేశాలు ముగింపు రోజు సందర్భంగా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 10:30 నుండి 12:30 గంటల వరకు మహబూబాబాద్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టి, నిరసన ప్రదర్శన అనంతరము మహబూబాబాద్ కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ టోప్పో కి మెమోరాండం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు సంకా బద్రినారాయణ, గోవర్ధన్, కిషన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా పెన్షనర్ల పట్ల మానవత్వం చూపి, మా పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్ల రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించి పెన్షనర్ల ప్రాణాలను, వారి కుటుంబాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈఎంఐలు, కట్టలేక వివాహాలు చేయలేక మేము దాచుకొని డబ్బులు మాకు ఇవ్వలేకపోవడం వల్ల అనేకమంది ప్రాణాలు వదులుతున్నారు,ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు యోగేశ్వరరావు, మురళీధర స్వామి, మైస నాగయ్య, ఈశ్వర్ కుమార, వెంక రెడ్డి, మహేందర్, పద్మావతి, ఉమాదేవి, పద్మ, వెంకటేశ్వర్లు, నిరంజన్ రెడ్డి, బాణాల గోవర్ధన్, మోహన్ రావు, విష్ణువర్ధన్,ఇమామ్, మోహన చారి, వివి నాగేందర్,,ఇబ్రహీం, విజయ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, అంబటి రవీందర్, వీరస్వామి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ సేవలు భేష్

**-నైనాల ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్**

**-మృతురాలు పద్మ కుటుంబానికి ట్రస్ట్ ద్వారా 25 కేజీ బియ్యం అందజేత**

**నెల్లికుదురు, మార్చి 31,(ప్రజా జ్యోతి):** శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ ఆధ్వ ర్యంలో చేపడుతున్న సామాజిక సేవ కార్యక్ర మలు చాలా భేష్ గా ఉన్నాయని ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ కొనియాడారు. నెల్లికుదురు మండలం నైనాల గ్రామాని కి చెందిన శ్రీ వెంకటేశ్వర ట్రస్ట్ చైర్మన్ ఓర్సు సమ్మ య్య, ట్రస్ట్ సభ్యులు ఉప సర్పంచ్ ఉపేందర్ గౌడ్ ల తో కలిసి ఇటీవల గ్రామా నికి చెందిన ఏర్పుల పద్మ మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యంను అందజే శారు. ఈసందర్భంగా ఉప సర్పంచ్ ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ.శ్రీ వెంకటే శ్వర ట్రస్ట్ ద్వారా గ్రామంలో సామాజిక ఆర్థిక పరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం,నిరుపేద కుటుం బాలను గుర్తించి చేయూ తను అందించడంఅభినం దనీయమన్నారు. ట్రస్టు ద్వారా మరిన్ని కార్యక్ర మాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు.ఈ కార్యక్రమంలో పద్మా కుటుంబ సభ్యులతో పాటు నైనాల గ్రామ సీని యర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, దండెంపల్లి వెంకటసాయిలు,వార్డు సభ్యులు శివార్ల ఏలంద్ర కొంరయ్య, ఏర్పుల శృతి సరేష్ బిఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు ఏర్పుల వేణుకుమార్, ఏర్పుల ఐల య్య,ఏర్పుల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మతు పూర్తికాక ప్రమాదాలు

**ద్విచక్రవాహనాలు జారిపడి పలువురికి తీవ్రగాయాలు**





**తొర్రూరు, మార్చి 31 ( ప్రజా జ్యోతి )ః**తొర్రూరు డివిజన్ కేంద్రం పరిధిలో వరంగల్-- ఖమ్మం జాతీయ రహదారి మృత్యుదారిగా మారుతున్నా జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ(ఎన్ హెచ్ ఏ ఐ) అధికారులు స్పందించడంలేదు.దానినిర్వహణ అధ్వానంగా మారుతోంది. రోడ్డు మరమ్మత్తులో భాగంగా ఇటీవల వెలికట్ట గ్రామ శివారులో మూడు కిలోమీటర్ల మేర జాతీయ రహదారి పనుల నిర్వహణలో భాగంగా రోడ్ మిల్లింగ్ పేరిట పై పొరను తొలగించారు. సాధారణంగా హైవేలపై రోడ్డు ఎత్తు పెరగకుండా చూడటానికి లేదా పాత బీటీ పొర దెబ్బతిన్నప్పుడు కొత్తది వేయడానికి ముందు ఈ ప్రక్రియను చేపడతారు. లేయర్ తొలగించినప్పటికీ పది రోజులుగా తిరిగి కొత్తవి వేయకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెలికట్ట శివారు దాబా సమీపంలోని ఇటుకల బట్టీ ఎదురుగా జాతీయ రహదారి లేయర్ తొలగించడంతో ఎగుడు దిగుడుగా ఉండి వాహనదారులు గాయాల పాలవుతున్నారు. ఇప్పటికీ సుమారు 40 మంది వరకు గాయాల పాలయ్యారు. సుమారు పదిమంది ప్రాణాపాయ స్థితికి వెళ్లారు. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి రూ . వేలల్లో సమర్పించుకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ఐదేళ్లకోసారి కొత్త లేయర్ వేయాల్సి ఉన్నాఅధికారులు, నిర్మాణసంస్థ యజమానులు పనులుచేయట్లేదు. గుంతలు పడినప్పుడు మరమ్మతులుచేసి వదిలేయడంతో ప్రమాదాలకు కారణమవుతోంది.రహదారి అధ్వాన పరిస్థితులకు వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం తోడవడంతో పలువురి ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నాయి.జాతీయ రహదారి కావడంతో భారీ నుంచి అతి భారీ వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ జాతీయ రహదారి వెంట కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, భారీ వాహనాలు తిరుగుతుంటాయి. ఈ లేయర్ తొలగింపు వల్ల ఏమరపాటుగా డ్రైవింగ్ చేసే ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్నారు. స్థానికుడు పడిదల మధుకర్ రావు మాట్లాడుతూ...జాతీయ రహదారి పై లేయర్ తొలగింపుతో వాహనదారుల ప్రయాణం ఇబ్బందికరంగా మారింది. పనులు నత్త నడకన సాగడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం తొరూరుకు వచ్చే వాహనదారులు కిందపడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఎన్ హెచ్ అధికారులు స్పందించి పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రమాదాలు నివారించాలని కోరుతున్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**కేసముద్రం,మార్చి 31, (ప్రజాజ్యోతి):** కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం కి చెందిన డీలర్ సింగారపు శారద భర్త సురేందర్ ఇటీవల అనారోగ్యం తో మరణించడంతోరేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న ఆధ్వర్యంలో ఉమ్మడి కేసముద్రం మండలం (ఇనుగుర్తి) రేషన్ డీలర్లు వారి కుటుంబాన్ని పరామర్శించి, రగడ సానుభూతిని తెలిపి వారికి సంఘం నుండి రూ.20,500 ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కెమహమ్మద్ అలీ,సట్ల రజిత శ్రీనివాస్, కోశాధికారి,పి వెంకట్రావు,గంధసిరి వెంకన్న,మంద శ్రీనివాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మునిసిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ మార్చి 31 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధిః** పట్టణాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్సూచించారు.మంగళవారంమహబూబాబాద్పట్టణంలోని మునిసిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మునిసిపల్ చట్టం-2019 పై ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్లు, అధికారులు అవగాహన ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలను సమర్ధవంతంగా రూపొందించి అమలుచేయాలని సూచించారు.పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలికసదుపాయాల కల్పన, పారిశుద్ధ్యనిర్వహణ,త్రాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలకుప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో మొదటిసారిగా పాల్గొన్న కౌన్సిల్ సభ్యులను అభినందించారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంను మున్సిపాలిటీలలో సమర్ధవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, అందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయడంతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా వార్డుల్లో పర్యటిస్తూ చెత్త తొలగింపు, డ్రైనేజీలను శుభ్రపరచడం, రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మునిసిపాలిటీ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.92 కోట్ల 68 లక్షల 69 వేల ఆదాయం, రూ.92 కోట్ల 66 లక్షల 70 వేల వ్యయంతో బడ్జెట్ ను ఆమోదించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, చైర్పర్సన్ జ్యోతి వైస్ చైర్పర్సన్ సూర్ణపు సోమయ్య, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట జిపిలో సీసీ కెమెరాలు ఏర్పాటు

### -భద్రతే అభివృద్ధికి బలమైన పునాది-సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎస్పీకి ఆహ్వానం

### -సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్



**బయ్యారం,,మార్చి 31. ప్రజా జ్యోతిః** ప్రజల భద్రత,గ్రామ అభివృద్ధి,నేర నియంత్రణ దిశగా బయ్యారం మండలం కొత్తపేట జిపి లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శబరీష్ ని గార్ల బయ్యారం సీఐ రవీందర్,సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఎస్పీ తో మాట్లాడుతూ గ్రామంలోప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ,అనుమానాస్పద కదలికలపై నిఘా,రాత్రి వేళల్లో భద్రతా వ్యవస్థ బలోపేతం చేయడం కోసం ముఖ్య ప్రదేశాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిమని, గ్రామాభివృద్ధి కేవలం రోడ్లు, కాలువలు, లైట్లు వరకే పరిమితం కాకుండా, ప్రజల ప్రాణ ఆస్తులకు భద్రత కల్పించడమూ ప్రజాప్రతినిధుల బాధ్యతేనని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని గ్రామ స్థాయికి తీసుకువచ్చి, సేఫ్ విలేజ్ -- స్మార్ట్ విలేజ్ లక్ష్యంగా ఈ సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ కి వివరించారు.

# పేద,మధ్యతరగతి కుటుంబాలకు గృహ సహాయం అందించాలి

### - సిపిఐ నాయకుడు అబ్దుల్ రషీద్ డిమాండ్



**మరిపెడ,మార్చి31(ప్రజాజ్యోతి):** ప్రస్తుతం పేద,మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమత అవుతున్నారని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు ఎండి అబ్దుల్ రషీద్ పేర్కొన్నారు.స్వంత ఇంటి కలను నెరవేర్చుకోవాలనే ఆశతో అప్పులు చేసి,తగిన ఆర్థిక వనరులు లేక రేకులు, గూన పెంకలతో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు.గృహ పథకాల పరిధిలో పూర్తిగా చేరకపోవడం వల్ల ఇలాంటి కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. సరిపడా నిధులు అందక గృహ నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో,పూర్తి కాలేని ఇళ్లలోనే జీవనం సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వారి జీవన ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో,ఇంద్రమ్మ గృహ పథకం రెండో విడతలో ఇలాంటి బాధిత కుటుంబాలను ప్రత్యేకంగా గుర్తించి వారికి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేకులు,గూన పెంకలతో ఉన్న ఇళ్ల స్థానంలో సిమెంట్ స్లాబ్లతో పటిష్టమైన ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు.సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకుని,అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం ముందుకు రావాలని అబ్దుల్ రషీద్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ కార్మిక సమాఖ్య మండల కమిటీ ఎన్నిక



**బయ్యారం మర్చి 31 ప్రజా జ్యోతిః** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని గంగ బజార్ బయ్యారం మండల తెలంగాణ కార్మిక సమాక్య మండల అధ్యక్షురాలు నందిపాటి బవాణి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మహబూబాబాద్ జిల్లా టీకేఎస్ అధ్యక్షులు ధైద సాగర్, రాష్ట్ర నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి,వెంకన్న, జిల్లా మహిళ అధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,జిల్లా అధికార ప్రతినిధి నాయిని శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసం ఉప్పల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ మరియు బయ్యారం పట్టణ కమిటి ఏర్పాటు చేయడం జరిగింది. టీకేఎస్ మండల ఉపాధ్యక్షులుగా మండ రేణుక వర్కింగ్ ప్రెసిడెంట్గా నల్లబోలు నీలమ్మ అధ్యక్షులుగా బట్టు ఉమాలి పట్టణలి ఉపాధ్యక్షులుగా రేష్మలి నుఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు,ధర్మారాపు వెంకన్న, మహంకాలి వెంకటరాములు మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు, పాడిదేలా నారాయన మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు,ఆకునూరి సూర్యనారాయణ, రామగిరి వెంకటేశ్వర్లు, తాటి జనార్ధన్, కంచర్ల సురేష్,కోయాల ప్రమీల, బుర్ర జయమ్మ, గుణగంటి సరీత, వంగ రేణుక, చీణాల ముత్తమ్మ, కట్ల శ్రీలత, బుర్ర కవిత తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సభ్యత్వ నమోదు

### మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ వీరన్న

తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్(ూాజ్ఞూాజుఖ)లి ×ణూాజ లో మహబూబాబాద్ మండల అధ్యక్షుడు దరావత్ వీరన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, మరియు సిరోలు మండల కమిటీ సభ్యులు లింగమూర్తి, మహబూబాబాద్ మండల కమిటీ సభ్యులు రమేష్, నలమాస శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరన్న మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక సామాజిక రాజకీయ పరిస్థితుల వల్ల సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్తు రాబోయే రోజుల్లో అంధకారంగా మారబోతుందని, ఇప్పటికే కరోనా వంటి పాండమిక్ పరిస్థితులు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్ ఇరాక్ యుద్ధాలు మరియు అమెరికా రష్యా వంటి దేశాల్లో పాలనా పరిస్థితుల వల్ల, ప్రపంచంలో జరిగే రాజకీయ, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య అనుకూల పరిస్థితుల వల్ల సిపిఎస్ ఉద్యోగుల ూ=ూాచీ అకౌంట్లో లక్షలాది రూపాయలు ఆవిరయ్యాయని మనం మేల్కొనకపోతే భవిష్యత్తు చీకటిమయమవుతుందని పేర్కొంటూ రాబోయే రోజులలో తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ సిపిఎస్ రద్దు కోసం చేపట్టబోయే కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఉద్యోగ ఉపాధ్యాయులను కోరారు.



# బయ్యారంలో అధిక ధరలకు అమ్మకాలు

**-ఒక్కో క్వార్టర్ కు 30 నుండి 40 రూపాయలు ఎక్కువ అమ్ముతున్న యాజమాన్యం**

**=నెల నెల ఎవరి మామూలు వాళ్లకి ఇచ్చేస్తున్నాట్లు ఆరోపణలు-మీరు పట్టిచ్చిన మా సరుకు మాకే వస్తుంది**

**-తెల్లవారుజామున అక్రమంగా తరలిస్తున్న మద్యం-బెల్ట్ షాపుల నివారణపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యం**

**-బరితెగించిన బయ్యారం వైన్స్ సిండికేట్ వ్యాపారులు**

**-భూక్య రవి నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి.**

**బయ్యారం,,మార్చి 31. ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో మద్యం వ్యాపారులుఅడ్డూ అదుపూలేని దోపిడీకి పాల్పడుతున్నారని,ఒక్కో క్వార్టర్ పై బీరు సీసాలపై ఎమ్మార్పీ ధర కంటే 20నుండి 30రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని,బెల్టు షాపుల్లో దీనిపై మరో 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ ఆరోపించారు.ఈ రోజు బయ్యారం మండల కేంద్రంలో సేవాలాల్ సేనా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బెల్టు షాపులను రద్దు చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా లేనివిధంగా బయ్యారం గార్ల మండలాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ప్రజలను విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారన్నారు.బయ్యారం మండలంలో 250 బెల్టు షాపులు నడిపిస్తూ రోజూ తెల్లవారు జామున ఆటోలతో బే ఫికర్ గా మద్యం సరఫరా చేస్తున్నారని,లైసెన్స్ షాపులోనే ఒక్కో క్వార్టర్ బాటిల్ పై ఎమ్మార్పీ




కంటే 25 రూపాయలు అదనంగా తీసుకొంటున్నారని అన్నారు.బెల్ట్ షాపుల నివారణపై నిర్లక్ష్యం వహించిన,మద్యం వ్యాపారుల ఆక్రమ దోపిడీని అరికట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుగులోతు నరేష్ నాయక్,భూక్య లక్ష్మా నాయక్,రూప్లా నాయక్,శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెంలో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

**-పంచాయతీలో నూతనంగా రెండు బోర్లు ఏర్పాటు**

**-కోయగూడెం అభివృద్ధి నా లక్ష్యం-సర్పంచ్ లింగ్యా నాయక్**

**బయ్యారం,,మార్చి 31. ప్రజా జ్యోతిః**
బయ్యారం మండలంలో కోయగూడెం గ్రామపంచాయతీ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సర్పంచ్ లింగ్యా నాయక్ గ్రామంలో నూతనంగా రెండు మంచినీళ్ల బోర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.గ్రామంలో కొంతకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గుర్తించిన సర్పంచ్ వెంటనే స్పందించి,నీటి సమస్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్ల ఏర్పాటుకు అధికారులతో మాట్లాడి నూతన బోర్ల నిర్మాణ పనులను వేగవంతం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగ్యా నాయక్మాట్లాడుతూగ్రామప్రజలకుతాగునీరు,రోడ్లు,డ్రైనేజీ,పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాలు అందించడం నా బాధ్యత అని,ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన మంచినీళ్ల బోర్ల వల్ల మహిళలు,వృద్ధులు,రోజువారీగా నీటి కోసం ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఎంతో ఊరట లభించిందని



తెలిపారు.నీటి సమస్య తీర్చడం పట్ల గ్రామ ప్రజలు సర్పంచ్ లింగ్యా నాయక్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో గొంది రాంబాబు, వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ టీయు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కే.మదార్**

**బయ్యారం,మర్చి 31. ప్రజా జ్యోతిః**
భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ కరపత్రాలను మంగళవారం బయ్యారం మండల మాతవైష్ణవి టైల్స్ ఫ్యాక్టరీలో,కాచనపల్లి గ్రామంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇఫ్ట్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్ కే.మదార్ మాట్లాడుతూ కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తూ,కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలలో 15కార్మిక చట్టాలను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా సవరణ చేసిందని, ఈ నాలుగు లేబర్ కోడ్ ల వలన యావత్ భారత దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు.పూర్తిగా కార్పొరేట్ శక్తులకు, బడావ్యాపారస్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్




చేశారు. ఏప్రిల్ 5న బయ్యారంలో జరుగు ఐఎఫ్ టీయు మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ ను జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్మంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,సావడిదుర్గాప్రసాద్,ఆదినారాయణ,కోటేష్,పద్మ,రాజు,మనోజ్ బాబు, చంద్,వెంకటేష్,లక్ష్మీపతి,శివ తేజ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా ఎంపికైన భూక్య సంగీత

**నర్సింహులపేట,మార్చి31(ప్రజాజ్యోతి):**భాజపా రాష్ట్ర కార్యవర్గ



సభ్యురాలుగా డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జీ నర్సింహులపేట మండలం గ్యామతండా గ్రామ పంచాయతీకి చెందిన భూక్యా సంగీత ఎంపికైనట్లు సోమవారం భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు ప్రకటించిన జాబితాలో తన పేరును ఖరారు చేసి బాధ్యతలు అప్పజెప్పినట్లు భూక్య సంగీత మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..తన పేరును ప్రతిపాదించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావుకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం



చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గంగాదరి కొమురయ్య ఈ మధ్యనే గుండెపోటుతో మరణించడం జరిగింది. తన కుటుంబానికి గాడిపెల్లి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు 1995-96 బ్యాచ్ 17500/- రూపాయలు కొమురయ్య కుటుంబానికి అందచేయడం జరిగింది. ఈ కార్యక్రంలో నగేష్, రవీందర్, సోమన్న,ఇస్మాయిల్, శివయ్య,రాజిరెడ్డి, ఘా.సంపత్, బీసు యాకన్న, ౦ఎ. కాశీం, నర్సయ్య, అశోక్, విజయ్, బ్రహ్మం, జగదీశ్, మల్సూర్,ఎ.రమేష్,యాకుబ్, గందసిరి శ్రీను, కరుణాకర్, యాకుబ్ అలీ, లింగయ్య, హైమవతి, =. శ్రీను,మిత్రులు పాల్గొన్నారు.

# గోవా సీఎం ప్రశంసలు అందుకున్న పర్వతారోహకుడు భూక్య యశ్వంత్

**మరిపెడ,మార్చి31(ప్రజాజ్యోతి)ః**
తెలంగాణకు చెందిన యువ భారతీయ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ తన సాహసయాత్రలతో మరోసారి వార్తల్లో నిలిచారు.ఇటీవల గోవా రాష్ట్ర పర్యటనలో భాగంగా ఆయన గోవా ముఖ్యమంత్రి ను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుతం యశ్వంత్ హర్ శిఖర్ పర్ తిరంగా అనే ప్రతిష్టాత్మక మిషన్‌ను కొనసాగిస్తున్నారు.ఈ మిషన్ లక్ష్యం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలోని ఎత్తైన శిఖరాలను అధిరోహించడం, అలాగే ప్రపంచంలోని ఏడు ఖండాల ఎత్తైన శిఖరాలను చేరుకుని ప్రతి శిఖరాగ్రంపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయడం.ఈ క్రమంలో యశ్వంత్ గోవాలోని ఎత్తైన శిఖరం సోన్సోగోర్‌ను విజయవంతంగా అధిరోహించారు.తన పర్వతారోహణ ప్రయాణంలో ఎదురైన సవాళ్ళ,అనుభవాలు, తీసుకున్న ఫోటోలను ముఖ్యమంత్రికి వివరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యశ్వంత్ ధైర్యం, అంకితభావం మరియు సాధించిన విజయాలను ప్రశంసించారు.ఆయన ప్రయాణం దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించి దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షిస్తూ యశ్వంత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# మార్కెట్ యార్డులో నిండిన మొక్కజొన్నలు

**రోజుల తరబడి రైతన్నల నిరీక్షణ**

**తక్షణమే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్**

**వ్యవసాయ అధికారుల లాగిన్ ఆధారంగా కొనుగోళ్ళు**

**ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని రైతుల ఆవేదన**





**కేసముద్రం, మార్చి 31 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ మంగళవారం మొక్కజొన్నలతో కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న పండించిన రైతు నుంచి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని పలికిన ప్రభుత్వ పాలకులు వ్యవసాయ మార్కెట్లో మాత్రం చిత్తశుద్ధి చూపడం.ఈ సంవత్సరం ముందస్తుగా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను మార్చి 27 న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించగా, నేటి వరకు విధి విధానాలు ఖరారు కాకపోవడంతో , మొక్కజొన్న పండించిన రైతులు గత నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రానికి మొక్కజొన్నలను తీసుకొచ్చామని ఇప్పటివరకు పట్టించుకునే నాధుడు కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రైతులకు పట్టా దార్ పాస్ పుస్తకాలు రైతులు ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోళ్ళను చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

**ఎకరానికి 40 క్వింటాలు కొనుగోలు చేయాలి**

**రైతు: గుగులోత్ శ్రీనివాస్**

**గ్రా "గుండెంగా మం" గూడూరు**



నాకు ఉన్న మూడు ఎకరాల భూమిలో మొక్కజొన్న పంట సాగు చేశాను. ఈ సీజన్లో ఎకరాకు సుమారు 40 క్వింటాల్ చొప్పున దిగుబడి వచ్చింది. వ్యవసాయ అధికారులు ఆన్లైన్లో 25 క్వింటాలు చొప్పున నమోదు చేశారు. మొత్తం 120 క్వింటాళ్ల మొక్క జొన్న పంట పండింది. వ్యవసాయ అధికారుల



ఆన్లైన్ ప్రక్రియ ప్రకారమే కొనుగోలు చేస్తామని మార్కెట్ అధికారులు తెలుపుతున్నారు పండించిన మొక్కజొన్న దాన్యము 120 క్వింటాలకు గాను 75 క్వింటాలు మాత్రమే అమ్ముటకు అర్హత ఉంది మిగతా 45 క్వింటాలు ఎవరి పేరుపై చేపట్టాలి. తక్షణమే అధికారులు సమస్యను పరిష్కరించి ఎకరాకు 40 క్వింటాలు మొక్క జొన్న ధాన్యం కొనుగోలు చేయాలి.

**నారాయణపురం గ్రామ రైతులకు న్యాయం చేయండి**

**గుగులోత్ లాకు**

**పీక్ల తండ గ్రామ పంచాయతీ**



ఉమ్మడి నారాయణపురం గ్రామ రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను మా గ్రామ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు లేకపోవడంతో మార్కెట్లో మొక్కజొన్న అమ్మడం తీవ్ర ఇక్కట్లు గా మారాయి. మా గ్రామ రైతుల మొక్క జొన్న ధాన్యం కొనుగోలు చేసి మాకు న్యాయం చేయండి.

**రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం**

**ఏఈఓ రాజేందర్**



నారాయణపురం గ్రామ రైతులకు పట్టా దార్ పాస్ పుస్తకాలు లేకపోవడంతో ఆధార్ కార్డు ఆధారంతో తాత్కాలికంగా పంట నమోదు చేసి నాన్ డిజిటల్ సైన్డ్ ప్రక్రియ ద్వారా రైతులకు మొక్క జొన్న ధాన్యం అమ్ముటకు చర్యలు తీసుకుంటున్నాం.

# సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలి



**తొర్రూరు, మార్చి 31 ( ప్రజా జ్యోతి ):** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని, విరమణ అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలని ఎస్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొరవి సుధాకరాచారి పిలుపునిచ్చారు.తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సిహెచ్ ప్రభాకర్ రావు పదవీ విరమణ కార్యక్రమం మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఎస్టీయూ సంఘ ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్థానికులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. హెచ్ ఎం జెల్ల లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుధాకరాచారి మాట్లాడుతూపదవి విరమణ ఉద్యోగానికి మాత్రమేనని శేష జీవితం కుటుంబంతో గడిపేందుకు, సామాజిక సేవకు అంకితం చేయాలని కోరారు. ప్రభాకర్ రావు అంకితభావం గల ఉపాధ్యాయుడు అని, విధి నిర్వహణలో క్రమశిక్షణగా మెలిగేవాడని తెలిపారు. ఉద్యోగ ధర్మాన్ని మూడు దశాబ్దాలకు పైగా త్రికరణ శుద్ధితో నిర్వహించారని గుర్తు చేశారు. అంకిత భావంతో పనిచేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయుడుపేద బిడ్డల అభ్యున్నతికి కృషి చేయాలని, ఆ కోవలోనే ప్రభాకర్ రావు అంకితభావంతో పనిచేశాడని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గన్నోజు ప్రసాద్, మండల శాఖ బాధ్యులు శ్రీనివాస్ ప్రతినిధులు చంద్రమౌళి, సంపత్, హైమావతి, లక్ష్మణరావు, భాగ్యలక్ష్మి , రజిత దేవీ, సీనియర్ ఉపాధ్యాయుడు బ్రహ్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పని ప్రదేశాలలో సౌకర్యాలు కల్పించాలి

**గుండె రామనర్సయ్య బీఆర్ఎస్ డోర్నకల్ నియోజకవర్గం నాయకులు**




**దంతాలపల్లి, మార్చి 31(ప్రజా జ్యోతి):** దంతాలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని గుండె రామనర్సయ్య దీ=ా డోర్నకల్ నియోజకవర్గం నాయకులలి కోరారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎండాకాలం నేపథ్యంలో కూలీలకు ఎండ నుండి రక్షణ కోసం షెడ్లు (చావనీలు), తాగునీరు, తగిన విశ్రాంతి సమయాలు, ఉష్ణగ్రత్త నివారణ చర్యలు మరియు అత్యవసర సమయాల్లో వెంటనే వైద్య సహాయం వంటి సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం --2005 సెక్షన్ 26, షెడ్యూల్--2 ప్రకారం పని ప్రదేశాల్లో కూలీలకు ఈ సౌకర్యాలు కల్పించడం చట్టబద్ధ హక్కు అని తెలిపారు. కూలీల హాజరు నమోదు సమయంలో తలెత్తే సాంకేతిక సమస్యల వల్ల వారిని ఇబ్బంది పెట్టవద్దని కూడా అధికారులను కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కుమ్మరికుంట్ల యువకులు గంధసిరి వాసు, తండ ఉమేష్ పాల్గొన్నారు.

## గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నిషేధిస్తూ తీర్మాణం

**-తాగి గొడవలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్మానం**

**జహీరాబాద్, మార్చ్ 31(ప్రజా జ్యోతి న్యూస్):** గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం మరియు శాంతిభద్రతల పరిరక్షణ గురించి తీర్మానం. గ్రామ ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సౌభాగ్యం మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, గౌసబాద్ తాండా గ్రామ పంచాయతీ, గ్రామ పెద్దలు కలిసి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో పెరుగుతున్న మద్యపాన అలవాట్లు, దానివల్ల జరుగుతున్న అల్లర్లు, కుటుంబ కలహాలను అరికట్టేందుకు నేటి నుండి మా గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తున్నాము. ఈ క్రమంలో ఈ క్రింది నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తాయి మద్యం విక్రయాలపై నిషేధం గ్రామంలో ఎవరైనా మద్యం (బెల్ట్ షాపులు) విక్రయించినా లేదా నిల్వ ఉంచినా వారిపై భారీ జరిమానా ?200000 విధించ బడుతుంది. నిబంధ నలను అతిక్రమిస్తే పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మద్యం తాగి గొడవలు చేయడం ఎవరైనా మద్యం సేవించి బహిరంగ ప్రదేశాల్లో లేదా ఇళ్లలో గొడవలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, వారిని గ్రామ బహిష్కరణ లేదా పోలీసులకు అప్పగించడం వంటి చర్యలు తీసుకో బడతాయి. ఉల్లంఘనలకు పాల్పడిన వారికి గ్రామ కమిటీ నిర్ణయించిన మేరకు ఉదాహరణకు ?5,0000 వరకురి జరిమానా విధించబడుతుంది. సామాజిక బాధ్యత గ్రామ అభివృద్ధికి, ప్రశాంతతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎవరైనా మద్యం విక్రయిస్తున్నా లేదా తాగి గొడవ పడుతున్నా వెంటనే గ్రామ పంచాయతీకి సమాచారం అందించాలని కోరుతున్నాము. గ్రామస్తు లందరూ ఏకగ్రీవంగా తీసుకున్న తర్వాత ఈ నిర్ణయాన్ని గౌరవించి, మా గ్రామాన్ని మద్య పాన రహిత మరియు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.